Regd No. N. 45 / M. 3813

ప్రతి సోమ, గురువారము వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౬

సంచిక ౨౦

గోలకొండపత్రిక

విడిపత్రిక ఒక అణా

హైద్రాబాదు దక్కన్

శా. శ. ౧౮౬౩

వృషసం॥ర

ఫాల్గుణ శు॥ ౪

గురువారము

౧౯-౨-౧౯౪౨.

సింగపూరు శత్రువశమైనది

కాని బ్రిటిషువారు ధైర్యమును వదలరు

సింగపూరులో యుద్ధము

సింగపూరులో యుద్ధము ప్రారంభమై ఫిబ్రవరి ౧౫వ తారీకునాటికి [illegible] బ్రిటిషు సేనలు జపానీయసేనలనింకను ప్రతిఘటించుచునే యున్నవి-కాని జపాను సేనలబలము ఎక్కువగానుండుటచే బ్రిటిషు సేనలు వెనుకకు పోవలసివచ్చుచున్నది. జపానీయ సేనలు సింగపూరుపట్టణమునకు ఉత్తరమున రెండుమైళ్ళదూరమునను, పడమట రమైళ్ళదూరమునను చేరినట్లు గతసంచికలో చూచియుంటిరిగదా! ఇప్పుడు జపానీయ సేనలు పురోగమనవేగము కొద్దిగా తగ్గించబడినదట, కాని జపానీయసేనలు ముందుకు త్రోసికొని పోగలుగుచునే యున్నారట, తూర్పుతీరమునుండి జపాను సేనలు చేరినట్లు జపానువారలు చెప్పుచున్నారు. సింగపూరులో ఉండే రెండు జలాశయములకు తూర్పున ను, పాకిర్ పాజన్నవద్ద సముద్రతీరము మీదను, ఘోరయుద్ధము జరుగుచున్నట్లు గత శానివార వార్తవచ్చినది, ఆరెండు జలాశయములైతే బ్రిటిషువారికష్టములోనే ఉన్నవనుచున్నారు. బ్రిటిషు సేనలు అధికపక్షము ఒక్కచోటనైనను ఎదురు దాడులుచేసినట్లు చెప్పబడుచున్నది. గతశానివార సాయంకాల ప్రదేశములో చాలఘోర యుద్ధము జరిగనట-

బర్మాలోయుద్ధము

బర్మాలో సాల్వీనుపది పడమటితీరపుర మర్తబాను వద్ద జపాను సేనలున్నవి. పానివద్ద అనవి [illegible] కాలేదు. పానివద్ద యుద్ధముమాత్రము ఇంకను జరుగుచున్నది. గతశానివారము సాల్వీనురంగమంతటను కొంతమార్పు కాంతించినది, [illegible] ౧౫వ తారీకున పాడురేవు మర్తబాను వద్ద బ్రిటిషుసేనలమీద గతశానివారము, [illegible] బర్మాలో ఒకపట్టణముపై ౧౫వ తారీకున బాంబులు వేయబడినవి- బ్రిటిషు విమానాలు [illegible] ప్రాంతములో జపానీయసేనలపై బాంబులు జారవేసినవి.

ఈస్టిండీసులో యుద్ధము

ఈస్టిండీసులో సుమత్రాదీవిలో జపానుసేన ౧౫వ ఫిబ్రవరి తేదిన ఎక్కడ గాదిగుటకు ప్రారంభించినవి. ఆనాడు ఉదయము జపానీయులు [illegible] పాలెంబాంగుపై దెబ్బతీయుట కారంభించినారు- ఈ పాలెంబాంగు అగ్నేయ సుమత్రాదీవిలో బ్రిటిషు మిత్రమండలి వారికి పెట్రోలు ఎక్కువచుకొను కేంద్రము- ఇక్కడ పేటు [illegible] పెట్రోలు ఉత్పత్తి యగును- ఈ ప్రాంతములో [illegible] ఫిలిప్ఫాసులు [illegible] బ్రిటిషు మిత్రమండలికి మిగిలియున్న పెద్ద పెట్రోలు ఉత్పత్తి కేంద్రము ఇదియొకటియే. మిగిలినవి కూడ [illegible] జపానీయులవశమైనవి.

ఇక విమానాలదాడులు సుమత్రాతో [illegible] [illegible] దీవిలో తగరము [illegible] [illegible] అను ముఖ్య పట్టణముపై గతతేదిన జపానువిమానాలు బాంబులువేసినవి- బ్రిటిషువిమానాలు [illegible] జపానీయ [illegible] విమానాలపైనను ౧౫వతేదిన బాంబులు వేసినవి

ఈస్టిండీసు దీవులకు ఆస్ట్రేలియా నుండియు, ఇతర బ్రిటిషుమిత్రమండలిదేశాలనుండియు సేనలు చేరుచున్నవి- అమెరికా సేనలు జావాకు చేరినవి.

అమెరికావారి విమానాలు మకాసర్ ప్రాంతమందు జపానీయనౌకలపై బాంబులను వేసినవి.

ఫిలిప్పైను దీవులలో యుద్ధము

ఈదీవులలో [illegible] పోరాటములు తప్ప విశేషములేవియు లేవు.

మార్షల్ దీవులవద్దను, గిల్బర్టుదీవులవద్దను ఫిబ్రవరి ౧తేదిన అమెరికావారి నౌకలు తీసిన దెబ్బలవల్ల మొత్తము ౧౬జపానునౌకలు మునిగినట్లు పూర్తి లెక్కలు అమెరికావారిచే ప్రకటించబడినవి మార్షల్ దీవులవద్దను, గిల్బర్టు దీవులవద్దను జరిగిన పోరులో అమెరికావారివి ౧౧విమానాలు ధ్వంసమైనవి-అమెరికావారును, దక్షిణ అమెరికాకు పసిఫిక సముద్రములో మొత్తము [illegible] జపానీయనౌకలను ముంచివేసినట్లు ఇప్పుడు ప్రకటించబడినది.

దక్షిణ అమెరికాలోని చిలీరాజ్య సముద్రతీరమున ముఖ్యస్థానాలలో దుర్గములు కట్టుటకు ఆజ్ఞ యైనది.

చైనాలో యుద్ధము

చైనాలో ఉత్తరఆస్సీలో పెద్దకోట మీది వ్యాయువ్యాన పట్టణములో ఫిబ్రవరి ౧౦వ తేది జపానుసేనలు ప్రవేశించెను గాని చైనాసేనలు పలుమార్లు దాడులుచేసి వాటిని తరిమితిరిగి ఆ పట్టణము స్వాధీనము చేసెను. వాయువ్యచైనాలో సున్యను యువాపులో చైనీయులు పాకుటూప్రవ దక్షిణమున అనేకములైన గ్రామాలను వారలేది ఆక్రమించెను. ఇపుడు జపానీయులు [illegible] గుటూపు [illegible] నాగాలమధ్యరైలుబాటను చైనీయులుభగ్నముచేయకుండుటకై ఆరైలుబాటకు దక్షిణమునను టీన్సిను-ఫ్యింగుటూపుల మధ్య రైలు బాటకు తూర్పునను టయున్నఅను చోట చైనీయసేనలపై ప్రత్యపోటుచేయుచున్నారు-చైనాకు అమెరికా వారు ౫౦కోట్లడాలర్ల సహాయము చేయుచున్నారు.

ఆస్ట్రేలియాప్రదేశాలలో యుద్ధము

జపానువిమానాలు సాలమన్ దీవులలోతులా గిపై ౧౫వతేదిన బాంబులనువేసినవి-

తర్వాతవచ్చిన జపానువార్తలు

సింగపూరుచుట్టు జపానుసేనలుచుట్టివేసిపూర్తముగా ఇక ఆత్మరక్షణచేసికొనలేమని కలది జపానువారికి లొంగెదరని తెలియచేయుటకు ఫిబ్రవరి ౧౫వతేది సాయంకాలము ౫ గంటలకు దూతనుపంపిరి- తర్వాత లొంగుబాటుషరతులను చర్చించుటకు ౫గంటల తర్వాత కొందరు బ్రిటిషుఅధికారులుజపానుసైనికప్రధానకార్యాలయానికి పంపబడిరి, రాత్రి ౭గంటలకు షరతులేమియు లేకుండ బ్రిటిషుసేనలు జపానువారికి లొంగెదరనియు పోరాటము రాత్రి ౧౦ గంటలకు ఆగినదనియు జపానువారు ప్రకటించినారు. ౧౬వ తేది ఉదయం జపాను సేనలు సింగపూరు నగరంలో ప్రవేశించినవి.

ఈసింగపూరు అపజయమునుగురించి బ్రిటిషు ప్రధాని చర్చిలుగారు ౧౫వతేదిరాత్రి ప్రపంచానికి బ్రాడ్కాస్టుచేయుచు ఇట్లుచెప్పిరి: "చాలా తీవ్రమైనట్టియు, విశేషపరిణామములకు మూలమైనట్టియు సైనికపరాజయములో నేను మాట్లాడుచున్నాను-ఇది బ్రిటిషువారికిని బ్రిటిషుసామ్రాజ్యమునకును పరాజయము- సింగపూరు పడిపోయినది. మలయాఅంతయు ఆక్రమించబడినది. అక్కడ మనకు ఇతరఅపాయములుకూడ ఏర్పడుచున్నవి- మనదేశములోను, ప్రాగ్దేశములోను ఇంతవరకు మనము విజయముగా ఎదుర్కొనిన ఉపద్రవములేవియు ఏమాత్రముతగ్గలేదు-బ్రిటిషు జాతి తన సత్యమును, ప్రభావమును ప్రకటించవలసినసమయములలో ఇదియొకటి- దురదృష్టమ్యాకయముతో, విజయమునకు కావలసినశక్తితో వాముఅను [illegible] సమయము ఇదియొకటి." ——

ఆతుంతోరత [illegible] [illegible] కృతియ [illegible] [illegible] జిల్లాలో ప్రచారమునుగురించి ఆలోచించుటకును [illegible] శ్రీ రాజాప్రతాపగిరి [illegible] గారి [illegible] శుక్రవారము సాయంత్రము [illegible] అంతరంగికసభ జరుగును. ఇందులో ఆహ్వానసంఘసభ్యులుగా [illegible] [illegible] దలెందురు.

ఫిబ్రవరి౧౪వ తేదిన సాయంకాలము మీర్ అక్బర్ అలీఖాన్ గారియింటిలో నవాబ్ బహదర్ యార్ జంగుబహదర్, అబ్దుల్ [illegible], నర్సింగరావు, బూర్గుల రామకృష్ణారావు, [illegible] [illegible], శ్రీ. రామాచారిగారలు [illegible] ఆలోచనలుచేసినారు, [illegible] యుద్ధకాలము [illegible] [illegible] [illegible] "దక్కన్ క్రానికల్" పత్రికకు తెలియుచున్నది.

గోలకొండపత్రిక

వృషనామ సం॥ర ఫాల్గుణశు॥ ౪ గురువారము

ఏకపత్నీవ్రత శాసనము ✓

ఈ ఫిబ్రవరి ౪ వ తేదిన ఏకపత్నీ వ్రత శాసనమును ఆమోదించిన బరోడాసంస్థాన శాసనసభవారును, ఆ సభయందు ఆ శాసనమును ప్రవేశపెట్టి అది ఆమోదించబడునంతవరకు శ్రద్ధతో పనిచేసిన నాగిందాస్ భాయ్ ఆర్యాగారును చాల ప్రశంసనీయులు. వారలు భారతదేశమున కంతటికిని మార్గదర్శకులైనారు. శాసనమును ప్రవేశపెట్టినవారు హరిజనుల ప్రతినిధియై యుండుట విశేషము సంఘ సంస్కరణాభిమానులకిది ఎంతో ఉత్సాహమును కలిగించు విషయము.

భారతదేశమందు మహిళోద్యమము నందు చురుకుగా పనిచేయుచున్న తల్లులు చాలరోజులనుండి, మొదటిభార్య యుండగా భర్త మఱొకతెను వివాహమాడరాదని శాసనమొకటి చేయవలెనని ఆందోళన చేయుచునేయున్నారు. మహిళోద్యమము స్త్రీని పురుషునికంటె తక్కువగాచూడకుండ ఇరువురికిని సమానముగ హక్కుల నొసగవలెనని ఆందోళన చేయుచున్నది. ఇపుడు బరోడా శాసనసభవా రామోదించిన శాసనము యొక్క పూర్తి ప్రతి మావద్దలేదు. దాని యందలి ఏర్పాటులు సంక్షిప్తముగ మదరాసు దినపత్రికయగు "హిందు"లో ఆపత్రికయొక్క బరోడా విలేఖరునిచే సంక్షేపముగా తెలుపబడియున్నవి. అవి మహిళోద్యమము సాధారణముగ ఆశించునంత సంపూర్ణ సమదృష్టిని చూపునట్లు కనిపించకున్నను, ఏకపత్నీ వ్రతము విషయములో మహిళోద్యమ నాయికలు కోరిన కట్టుబాటులను చాలమట్టుకు చేసినవని చెప్పవచ్చును.

ఈ శాసనమునందలి ఏర్పాటులు గత సంచికలో మొదటిపుటయందే తెలుపబడియున్నవి. నిజముగా నేడు పలుచోట్ల కుటుంబములయందు పురుషులు (ఒక్కొక్కయెడ భర్తలును, అంతకంటె పెక్కు సందర్భములలో అత్తమామలును) అవివేక కాఠిన్యములతో వర్తించుచున్నారు వాగ్దానముచేసినవరకట్నమియ్యలేకపోయిన వియ్యంకునిపై కసి దీర్చుకొనుటకై కుమారునికి ఆ మొదటిపత్ని యుండగానే ద్వితీయవివాహము చేయువారలు కొందరు, ఇతరస్త్రీతో సంబంధముకలిగి మొదటిభార్యకు ఏదోయొక దుష్టరోగము పేరు నంటగట్టి ద్వితీయ వివాహము చేసికొనువారు కొందరు, ఏదో ఒకానొక సమయమున పుట్టిన తాత్కాలిక కోపావేశములో మఱొకతెను వివాహమాడువారలు కొందరు, కేవలము విలాసమునకై రెండవభార్యను సంపాదించుకొనువారు కొందరు— ఇట్లు నానాప్రకారముగ నున్నారు. హిందువుల ఆచారవ్యవస్థ నేడు ఎట్లు ఏర్పడియున్నదనగా, పురుషులలో అనేకులు సంసారమును తమకు యుద్ధవిజయముచే సంప్రాప్తమై, హక్కులను మాత్రమే ఒసగుచు బాధ్యతల నొసగనిసట్టి, [illegible] భావించుచున్నట్లుగా వర్తించుచున్నారు. అందువల్ల స్త్రీలను ప్రతిచిన్న పొరపాటునకున్ను ఒత్తిడిచేయుచు, చాల తేలికగా ద్వితీయ వివాహములవైపు మరలువారలు తమలోపములను గురించి తమలో పరీక్షచేసికొనుటకు కొంతసేపైన నసులగుట లేదు. స్త్రీలను సంపూర్ణముగ "విద్య" లేకుండచేసినారు. "విద్య"లేదనుచు తెలివి, అనుభవము గలిగియున్న స్త్రీలమాటలనుకూడ వినుటకే లక్ష్యము చేయుటలేదు. తుదకు ఒకదశలో భార్యయై ఇట్టి పరిస్థితివల్ల కలిగెడి కష్టము లనుభవించిన స్త్రీ కూడ అత్తగారై ఆగ్రహములో కుమారునికి రెండవసంబంధము మాట ఎత్తునంతదూరము ముదిరినది. కేవలము దయాళువులగు పుణ్యాత్ముల సాధారణ ప్రచారముతో ఈపరిస్థితి బాగుపడునంతవరకు స్త్రీలు ఇట్టివ్యవస్థలోనే బాధపడుచుండుట న్యాయమని ఒప్పుకొన వీలులేనంత కఠినస్థితిగా నున్నది. కనుక శాసనము తప్పక అవసరమగుచున్నది.

ప్రతిపాదించిన శాసనమునకు కె. జె. మజుందారుగారు ప్రతిపాదించిన సవరణలను శాసనసభవారు ఆమోదించి తమ న్యాయబుద్ధిని కాపాడుకొనినారు. భార్య ఒప్పుకొన్నది కాబట్టి రెండవవివాహము చెల్లును అనట నిజముగా న్యాయము గాదు. ఇప్పుడుండే ఆచారవ్యవస్థలో భార్య ఒప్పుకొన్నట్లు కుట్రచేసి చూపుట చాల సులభమైనపని.

భారతదేశమందు కొన్నిచోట్ల ప్రజాహితోద్యమములయందు చరించెడివారలు ఈవిషయమునుగూర్చి ఇంకను పట్టుదల పూనకముందే, బ్రిటిషు ఇండియా శాసనసభవారు ఈవిషయమున ఇంకను నిశ్చయము చేయకముందే, తక్కినచోట్ల ఈవిషయమై అనుకొనునంత వరకైనను పోకముందే, ముందడుగువేయు గౌరవము బరోడా సంస్థానమునకు దక్కించబడినది. సంఘ సంస్కరణలకు సంబంధించిన అనేక విషయములయందు ఇంతవరకు బరోడా అగ్రగామియై యుండు లక్షణమునకు ఇది ఎంతయు అనుగుణముగానే యున్నది. ✓

భిక్షావృత్తి నిషేధ వ్యవస్థ

హైదరాబాదు రాష్ట్రమందు భిక్షావృత్తిని నిషేధించుటకై ఒకశాసనము చేయబడియుండెను గదా! ఈ ప్రయత్నమునకు [illegible] సయ్యద్ అబ్దుల్ అజీజ్ (న్యాయశాఖమంత్రి)గారు ఈశాసనోద్దేశ్యములు నెరవేరునట్లు చేయుటకై ప్రభుత్వోద్యోగు లెట్లు తోడ్పడవలెనో ఆలోచించుటకు ఫిబ్రవరి ౧౩ వ తేదీనాడు ప్రభుత్వశాఖల అధికారులను సమావేశపరచిరి, ఆసమావేశమందు వారుప్రసంగించుచు ఈప్రణాళిక [illegible] ప్రభుత్వముచేసేసహాయము చేయగలదనియు కాని తాను ప్రజల సహాయముకూడ అపేక్షించుచున్నారనియు, అనేకులు ప్రజలుసహాయము చేసెదమనుచున్నారనియు నవాబ్ సాలార్‌జంగుగారు సాధ్యమైన సహాయమంతయు చేసెదమనిచెప్పి ఏసమితికి అధ్యక్షత వహించిరో [illegible] ప్రజలను సహాయమునకుగాను అనేకములైన ఉపసమితులను నియోజించినదనియు, ప్రభుత్వోద్యోగులెట్లు మంచి సహాయము చేయవచ్చునో తెల్పి [illegible] సంపాదించుకొనుటకుగాను నవాబ్ మెహిదినవాజ్‌జంగు బహదరు, తాను, మహమ్మదలీ ఫజుల్లా, మెహదలీ ఫాజిల్ మరియిద్దరు సభ్యులుగల ఉపసమితి ఏర్పాటుచేయబడినదనియు, హైదరాబాదునగరంలోఉండే ౫౦౦౦ బిచ్చగాండ్రను [illegible] భోజనమొసగుటయు, నిజముగా అశక్తులైనవారలను, రోగులను, అనాథులను కనుగొని [illegible] ఈసమితిపనియనియు నిజముగా అశక్తులైన బిచ్చగాండ్రుకూడ [illegible] పనిచేసి సంపాదించుకొనునట్లు [illegible] చెప్పిరి. [illegible] సంపాదించు ప్రభుత్వోద్యోగులు రూపాయి ౧కి ఒకపైయి ఇవ్వవచ్చునని వారు చెప్పిరి. [illegible]

స్థానిక వార్తలు

ఈఫిబ్రవరి ౧౮వతేదీన హైద్రాబాదునగరములో పాలిబండలో బుద్ధజయంతిఉత్సవము వైభవముగాజరిగినది. హకీం గణపతిరావుగారు వ్యాఖ్యానముచేసిరి.

... ...

ఈసంవత్సరము వేసంగిసెలవులు తక్కువచేసి [illegible] న్యాయవాదులు కొందరు ఎండకాలములో కోర్టులు క్రమముగానుండును గనుక విశ్రాంతిఅవసరమని తెల్పుకొన్నారట.

... ...

౧౫ఫిబ్రవరి [illegible] సాయంకాలమునుండి [illegible] విద్యుద్దీపములలో [illegible] "బ్లాక్ ఔట్" పద్ధతిని పరీక్షించుచున్నారు,

... ...

పురపాలకసంఘమువారు స్త్రీలకొరకై నారాయణగూడెములో బ్యాట్‌మింటన్, ఫుట్‌బాల్ ఆటలను ఆడుకొనుఏర్పాట్లుచేసినారు. ఆది,బుధ శుక్రవారములలో వీటిని తెరచియుంచుదురు.

... ...

ఉద్గీరులో ఆర్యమహాసభ అధ్యక్షత వహింప బోయియుండిన పండితవినాయకరావు [illegible] సాయంకాలము ఉద్గీరునుండి [illegible] స్టేషనులో దిగినపుడుస్థానికులగుహిందువులు ఆర్యసామాజికులు చాలమంది స్వాగతమొసగిరి—

... ...

హైద్రాబాద్ పసలస్థాన హిందీమహాసభను జరుపుకొనుటకు ప్రభుత్వమువారు అనుమతినొసగలేదని చెప్పబడుచున్నది—

... ...

నిజాంక్లబువారి వార్షికములైన ఎన్నికలలో [illegible] గారు అధ్యక్షులుగను నవాబు జాహిర్‌యార్ జంగు బహదర్ గారు ఉపాధ్యక్షులుగను, నవాబు రహమత్‌యార్‌జంగు బహదరు గారు కార్యదర్శిగను ఎన్నుకొనబడినారు—

... ...

ఫిబ్రవరి ౧౬వతేదీన గౌ॥ సర్ [illegible] గారు, నవాబు మెహదీయార్‌జంగుగారితోకలసి హైదరాబాదు కేంద్రకళా విద్యాలయమును దర్శించిరి.

... ...

సికింద్రాబాదు హరిజనసేవకసంఘ కార్యదర్శియగు ఏ వి-పట్టాభిరాంగారు ఈసమయముచే నిర్వహించబడుచున్న రెండుబళ్ళుపరీక్షించి మదరాసుకుపోయి అక్కడ కొండంబాకయందు హరిజనులకై ఏర్పాటుచేయబడిన పారిశ్రామిక పాఠశాలను, మెకానికల్‌యింజనీరింగు మున్నగువిద్యలు నేర్పుచే చెంగల్రాయ ఇన్‌స్టిట్యూటును దర్శించిరి-వారు హైదరాబాదులో హరిజనులకొఱకు ఒకపారిశ్రామిక పాఠశాల నేర్పాటుచేయుటకై పనియందుతో ఒకప్రణాళికను తయారుచేయగలరు-ఆప్రణాళిక హరి సేవకసంఘమువారి ఆలోచనకై సమర్పించబడును

... ...

అబ్దుల్ అలీయను హైదరాబాదునగరపు పోలీసుకానిస్టేబిల్ తన పనికి ఒకరోజు పోవుచు నాంపల్లిలోని "ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కార్పొరేషన్" అను కంపెనీ ఆఫీసునుండి ౧౫౦౦ రూపాయీలవిలువగల ఇనుపకమ్ములను దొంగిలించుకొనిపోయినట్లును, తర్వాత ఫిబ్రవరి౧౧వతేది ఆదివారమునాడు వాటిని సికింద్రాబాదులో కింగ్సువేలో నవరుకంపెనీ బ్రాంచిఆఫీసుకు తీసికొనిపోయి అమ్మకమునకు చూపినట్లును, ఆకంపెనీవారికి ఈచోరీ తెలిసి అనుమానముపై అసంగతిని వారు పోలీసు అధికారులకు తెలియపరచగా సికింద్రాబాదు డేమ్సుస్ట్రీటుపోలీసులు పోలీసు కానిస్టేబిలును పట్టి హైదరాబాదునగర పోలీసుల కప్పగించినట్లును "దక్కన్ క్రానికల్" పత్రికలో నొకవార్త ప్రకటితమైంది.

... ...

అఖిలభారతముస్లింమహాసభను రాబోవు మాసములో హైద్రాబాదు నగరమందు జరుపదలచియుండిరిగాని ఫిబ్రవరి ౧౧వతేదిన ఆహ్వానసంఘమువారు సమావేశమై కొన్నికారణములచే దానిని మరొకనాటికి జరుపుకొనవచ్చునని నిర్ణయించినారు-మరియు ఆహ్వానసంఘమువారు కమాల్‌యార్ జంగ్ గారి అధ్యక్షతన ముసల్మానులవిద్యాసౌకర్యములనుగురించి ఆలోచించుటకు నియుక్తమైనసంఘముయొక్క నివేదికను వెంటనే ప్రచురించుటకై సర్ అకీల్‌హక్ గారిని కోరినారు. ఇదిప్రకటించినచో రాబోవు మహాసభనాటికి దానిపైప్రజలవిమర్శలు వెల్లడియగుటచే సభలోచర్చకుఅనుకూలమగునని వారి తలంపు,

... ...

సికింద్రాబాదు రాణిగంజలో గు దతగయ్యగారి కట్టెలమండి అకస్మాత్తుగా అగ్నిప్రమాదమునకుపాలై నాలుగుపైర్ బ్రిగేడు వచ్చిపనిచేసి ఆర్పుచున్నాగానీ ఒక లక్షరూపాయల వరకు నష్టమైనట్లు తెలియుచున్నది—

... ...

ఉస్మానియా విద్యాపీఠపు స్నాతకోత్సవము ౧౯౪౦ ఫిబ్రవరి ౨౨వ తేదిన జరుగును. సర్ సి. పి. రామస్వామయ్యగారు స్నాతకోపన్యాసమొసగెదరు,

... ...

మదరాసుగవర్నరుగారును వారిసతియు ఢిల్లీకి పోగలరు. అప్పుడు ఫిబ్రవరి ౧౭వతేదిన హైదరాబాదునగరమునకు రాగలరని అనుకొనుచున్నారు. [illegible] ఢిల్లీకి పోయెదరు— మరలతిరిగివచ్చేటప్పుడుకూడ ఈనగరమునకురావచ్చునట. హైద్రాబాదురెసిడెంటుగారుకూడ ఫిబ్రవరి౧౫వతేదిన ఢిల్లీకిపోయెదరట,

"యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా" అను వార్తాసంస్థయొక్క తెలుగు ఎడిటర్ అగు బి. సేన్ గుప్తగారు ఫిబ్రవరి ౫వతేదిన హైదరాబాదుకు వచ్చి ప్రభుత్వాతిథిగనుండి అధికారులతో సంభాషించిపోయినారట—

పండితరవిశంకరశుక్లా గారు ఫిబ్రవరి౧౧వతేదీ స్వప్రధానమంత్రి [illegible] గారితో సంభాషించినారు— ఉస్మానియావిద్యాపీఠమును కూడ దర్శించినారు—

... ...

౧౯౪౦ ఫిబ్రవరి ౨౦వ తేదీ మధ్యాహ్నము ౧గంటలకు కింగ్‌కోఠీ ఆర్యసమాజమందిరములో హోలీ[illegible]జరుపువిషయమై ఆలోచన జరుగగలదనియు, ఆసమావేశమునకు ఆర్యసమాజముల మంత్రులందరును రావలెననియు మంత్రి రామదేవుగారు ప్రకటనచేసినారు.

గద్వాలవారిచే ఫిలిం కంపెని స్థాపనకై ఆలోచన

(ఒక విలేఖరి)

మొన్న గద్వాలలో "రాధాకృష్ణ నాటకమూ, "కాళీదకరల్"లోని ఒక అంకమూ, అపూర్వమైన్య కళాసహాయార్థమై ప్రదర్శించిరి. నటీనటులు గద్వాలలోనివారే, అయినప్పటికీ చాలా సమర్థతతో నటించిరి. ప్రదర్శనాన్ని విజయవంతం చేసిరి.

ఈ నాటకానికి ఆచార్యులు సుప్రసిద్ధ నాటక కళాసమర్థజ్ఞులు శ్రీ కృష్ణమూర్తి వెంటి నాగేశ్వరరావుగారు. శ్రీ నాగేశ్వరరావుగారు గద్వాలవారిచే సాహాయకులై ఇక్కడకువచ్చినారు.

ఇంకొక శుభవార్త. మననిజాం రాష్ట్రములో ఒక ఫిలింసంస్థయూ లేదు. శ్రీ శ్రీ గద్వాల మహారాణీగారు సమర్థులైన శ్రీ నాగేశ్వరరావుగారి సాయమున ఫిలింసంస్థను స్థాపింపనున్నారని మన రాష్ట్రమున కార్యదక్షులుగా ఉంటారని విశ్వసిస్తున్నాము. దేవుడు ఈ ఆశయాన్ని తొందరగా ఫలింపజేయుగాక.

రామమందిరము

(స్వ.వి.)

మహబూబునగరంలో శ్రీ తాడుదారు వీరప్పగారు శ్రీరామభక్తసమాజమునకు ప్రజలసౌకర్యమునుగూర్చి ఒక మందిరమును నిర్మాణముచేసి నారు. ఈమందిరములో ప్రతిగురువారము శ్రీరామభక్తసమాజమువారి భజనజరుగుచుండును. ప్రతి సంవత్సరము శ్రీ కృష్ణజయంతి మహోత్సవమును ఈసమాజమువారే జరుపుచుందురు. ఈమందిరము ను ప్రజాసంస్థగానిర్మాణముచేసి సమాజమువారు భజన ఎడతెగక సాగించుచున్నను లోకల్ ఫండు నుండి పన్నుఏర్పాటుచేసినట్లు తెలిసినది. ప్రజాసంస్థనిర్మాణమునకు టాక్సు లేదు. రామమందిరము మాపేరనిర్మింపబడిన భవనముపై సమాజమువారు ఏలాటి శ్రద్ధగైకొనుచున్నారో తెలియకున్నది. ఈ టాక్సు కట్టవారెవ్వరో వారిచే ఈమందిరము నా లేక రామభక్తసమాజమువారు ఇచ్చుచుందురా? ప్రజలసౌకర్యముగూర్చి నిర్మింపబడిన మందిరమునకు పన్ను మాఫీ చేయించుటకై చర్య గైకొనవలయును.

౨ వ "ఖద్దరు నూలు" పోటీ

ఖమ్మంమెట్టు

దేశీయ ఖాదీవస్త్రాలయమువారి యాజమాన్యమున ౧౧౧౦-౨-౪౨ మంగళవారమున ఖద్దరు నూలు పోటీలుజరుపబడెను. శ్రీ సుగ్గల అక్షయలింగం గుప్తగారి అధ్యక్షతన బహుమానములు యిప్పించబడెను. పోటీలకు ముప్పైమంది అభ్యర్థులు నిలువబడిరి. అందు ప్రథమునిగా శ్రీ కోట సత్యనారాయణగారు జయమునుగాంచిరి. వీరు గంటలో ౩౭౫ గజముల దారము తీసిరి. వీరికి వస్త్రాలయమువారు రోకరాట్నమును బహూకరించిరి.

రెండవబహుమానము ౩౨౫ గజముల దారము తీసిన యల్లాప్రగడ కృష్ణవర్ధనమ్మగారికి యివ్వబడెను.

అందరికన్న చిన్నవారమును ౩౦౦ గజములు తీయగలిగిన అల్లంరాజు సుబ్బమ్మగారికి ప్రోత్సాహ బహుమానము యిప్పించబడెను.

దేశీయఖాదీవస్త్రాలయము, ఖమ్మంమెట్టు } ఇట్లు మేనేజరు యల్లాప్రగడ కృష్ణమూర్తి.

రాళ్లరుద్రవర గ్రామములో కఠినమైన నీటి కరువు

ఫిబ్రవరి ౧వ తారీఖునుండి ౧౧వ తారీఖువరకు నవాబు సర్-సాలార్ జంగుబహద్దూర్ గారి జాగీరుకుసంబంధించిన కోస్గి తాలూకాకు చేరిన రాళ్ళరుద్రవరమనే గ్రామములో చింతచెట్లక్రింద మూడు దినములువిడిసి ఈగ్రామములో దాదాపు మూడుకోటంబెక్కువగా ప్రజలున్నారు. గ్రామములోనిప్రజా నివాసములకు గ్రామమధ్యనొకబావి యున్నది. దీనిలో నీళ్ళు చాలా లోతుగానే యున్నవి. ఎంతటికిని చాలినంత నీళ్లుదొరకుటలేదు. ఇందులో నిరుపేదలైనవారికిని, స్త్రీపురుషులకును, వారి శిశువులకును మరియు పశువులకును నీళ్ళు దొరకుటలేదు. నిరుపేదలైన ప్రజలు, నీళ్ళకొరకు అన్నిదిక్కులు దాదాపు ఒక మైలువరకు సంచారముచేయుచు, వానకునిలచిన నీళ్ళను తెచ్చుకొనుచున్నారు. ఇందువలన అనేకవిధములైన చర్మరోగములును, గజ్జి, నారికురుపులు చలిజ్వరము, మొదలైనరోగములతో బాధపడుచున్నారు. కొన్నిమార్లు రూపాయలలోనే వీరికి మంచినీటిబావులు త్రవ్వించుటకు నవాబు సర్ సాలార్ జంగుబహద్దూరుగారి వలన ఈపేదప్రజలకు శీఘ్రముగా సహాయము దొరకగలదని ప్రార్థన. రాళ్లరుద్రవరము ప్రజలు నీటిబావుల కొరకు సర్కారువారికి దరఖాస్తులు పెట్టుకొన్నారుగాని, సహాయము యింతవరకు, రాలేదు, ఫిబ్రవరిమాసములోనే యిట్టికష్టముగలిగితే ఏప్రిల్, మే మాసములలో యింకెంతకష్టము అనుభవింతురో చదువరులే గ్రహింపగలరు.

ఇట్లు
యస్. ఈ. సొంనక్.
కొందుర్గ్-దక్కన్.

ఋషికుల రసాయన విద్యాలయము

(ఓ. వి.)

కేశవపురం, వికారాబాద (దక్కన్.)

ఋషికులరసాయన వనవైద్యకళాశాల పరీక్షలో చేరి ఉత్తీర్ణులైనవారిని యీక్రింద ఉదహరించనైనది.

౧-శివశంకర కుమారుడు చౌహాన్ విఠోబాగారు (సదాశివపేట) ౨-రామన్నగారికుమారుడు చౌహాన్ నారాయణగారు (జోగిపేట) ౩-మహంతయ్యకుమారుడు యం. మృత్యుంజయగారు (సదాశివపేట) ౪-సాంబయ్యగారికుమారుడు టి-పాపయ్య (సదాశివపేట) ౫-ముకుంద కుమారుడు, కోటిచన్నయ్య (సదాశివపేట)

మిరియాలగూడెం

శ్రీ చిత్రభాను సం॥ మాఘ బ॥౧౧౧ లు బుధవారము సాయంత్రం ౨-౩౦గంటలకు శివాలయములో స్థానిక శ్రీ వైశ్యవాహసహాయసంఘ యాజమాన్యమున మాసెట్టిచలమయ్యగారి జ్యేష్ఠపుత్రుడగు చి॥ రాములకు గుండా శివయ్యగారి కూమార్తె చి॥ సౌ॥ లక్ష్మమ్మనిచ్చి వివాహము జరుపబడెను. వివాహమునకు శ్రీ కూర్మా వాసిరెడ్డి నర్సయ్య చౌదరిగారు మున్నగుపెద్దలువచ్చి వధూవరులను ఆశీర్వదించిరి.

ఇట్లు
కంకిరికొండ అచ్చయ్యగుప్త.

హరిజన సేవాసంఘము

ఖమ్మంమెట్టునందలి కమ్మవిద్యార్థి సహాయక సంఘవార్షికోత్సవము ౧౧౧౧-౨-౪౨న జయప్రదముగా జరుపబడినది. శ్రీ రాజాబహద్దరు వెంకట్రామారెడ్డిగారు అధ్యక్షులుగానుండిరి. ఈసందర్భములో హాపురమునకువిచ్చేసిన శ్రీ రాజాబహద్దరుగారికిని, ఆంధ్రపితామహ మాడపాటి హనుమంతరావుపంతులుగారికిని, ఆంధ్రమహాసభాధ్యక్షులు శ్రీ రావి నారాయణరెడ్డిగారికిని మాహరిజనసేవాసంఘముపక్షమున విజ్ఞప్తి యొసంగబడెను. వారుత్రమయమున మాచేనడుపబడుచున్న రెండు పాఠశాలలను వీక్షించికొనవలసినదిగా సంగిరి. శ్రీ రాజాగారు విద్యార్థులకు మిఠాయిలకై రాయి పంచుటకొరకై యిరవై రూపాయిలు కొసంగిరి. మదరాసుకార్పొరేషన్ సభ్యులు శ్రీ గద్దెరంగయ్యనాయుడుగారును పాఠశాలలనుదర్శించి తమ అమూల్యాభిప్రాయములొసంగిరి.

వార్షికోత్సవసందర్భములో శ్రీ రాజాగారు చేగొమ్మధోరవారు, ఇనిగాల వెంకటరెడ్డిగారిచే ఆంధ్రబాలికా పాఠశాలను నిర్వహించుటకొరకై తమకుగలఒకగృహమును ఉచితముగా నొసంగుటకు వాగ్దానము చేయించి సభికుల కరింగింపజేసిరి.

దీనులగు హరిజనుల విషయమై హెచ్చుగా శ్రీ రాజాగారు ప్రబోధించి హరిజనోద్ధరణకై కృషిసల్పుచున్న స్థానిక హరిజనసేవాసంఘమువారికి తోడ్పడుటకు సభికులను ముఖ్యముగా ధనవంతులను హెచ్చరించిరి.

దేవరకొండ

ఈసంవత్సరం వర్షములుసరిగాలేక నాల్గుపంటలుకూడసరిగాపండనందున రైతులుచాలాబాధలో ఉన్నారు. రబ్బీచేలు ఎండిపోతున్నవి. విత్తనము కూడవచ్చేవీలులేదు. కొంగరిచేలు తెగులుతగిలి చెడిపోయినవి. నాలుగణాలపంటకూడ వచ్చేవీలులేదని రైతులుమొరపెట్టుచున్నారు. దేవరకొండ తహసీలునుండి ఐదుహంగామి విషయమై నల్లగొండ అవ్వల్ తాలూకుదారుగారికి నివేదనలుపోయినట్లు తెలిసినది. తాలూక్దార్ సా॥ యీవిషయము కనిపెట్టి తగుచర్యతీసుకొనగలరని రైతులుఎదురుచూచుచున్నారు. కొన్ని గ్రామాలలో త్రాగుడు నీటికొరకై హరిజనులకుబావులులేక చాలా కష్టముగానున్నది. ఈసంవత్సరం తహశీలు లోకల్ ఫండుకమిటీనుంచి బావులమరమ్మతు చేయగలందులకు జిల్లాకమిటీవారిని కోరుకున్నారు. అవ్వల్ తాలూక్దార్ గారి అనుగ్రహంవల్ల బావులమరమ్మతు హరిజనులనుగురించి మంజూరి దొరకగలదని రైతులనమ్ముచున్నారు. వారు యీ తాలూకాశిస్తుగతులను ఎన్నిరూపకర్యాయములు దౌరావచ్చి దీన రైతులను ఆలోచించి గ్రహించియున్నారు.

స్వకుటుంబపోషణతో పాటు బంధువులకును వనము సహాయముచేసుకొనుచుండువల్లే, స్వసంఘోద్ధరణతోపాటు దీనజనసంఘమగు హరిజనోద్ధరణకు సహాయముచేసినగాని స్వసంఘమునకు సంఘసంస్కరణకుదొరక్క ఫలితములేదనియు, తప్పక హరిజనసేవా సంఘమునకు విరాళము లొసంగి ప్రోత్సహించవలసినదనియు యల్లాప్రగడకృష్ణమూర్తిగారిచే ప్రార్థించబడెను.

తనకుమారునివివాహసందర్భములో రూ౧౧౦లు విరాళముగా హరిజనసేవాసంఘమునకు వాగ్దానముచేసిన కమ్మవిద్యార్థి సహాయకసంఘాధ్యక్షులు శ్రీ కొమ్మినేనిరోశయ్యచౌదరిగారు ప్రత్యేకముగా రూ౩౦లును, రావిళ్ళశంకరయ్యవకీలుగారు రూ౩౦లును, చౌహాన్ వెంకటకోటయ్యగారురూ౧౦లును, తాతా సీతారామయ్యవారిసోదరులు రూ౧౦లును వాగ్దానముచేసిరి. యిట్లే తమప్రదానము అను సంఘ కార్యదర్శికిపంపి కృతార్థులచేయ ప్రార్థన.

ఇట్లు
మిట్టపల్లి నరసింహం
కార్యదర్శి.

జ్యోతిశ్శాస్త్రము విశ్వసనీయమా?

వేదాంగములలో జ్యోతిశ్శాస్త్రము ఒకటి కదా! అన్నిశాస్త్రములపైనున్న విశ్వాసము జ్యోతిశ్శాస్త్రముపై నేలకుండవలయును? అట్టియెడ మహర్షులగు పరాశర, వాల్మీకి, నారద, భృగు, అత్రిమొదలగువారు జ్యోతిశ్శాస్త్రమును నేలగా రచించి బోధించియుందురు? పరాశర, కాళిదాస వరాహమిహిరాదిపండితులు జ్యోతిశ్శాస్త్రగ్రంథములనేల రచించియుందురు?

ప్రపంచములో అనేక శాస్త్రములున్నవిగాని జ్యోతిశ్శాస్త్రముపైగల అవిశ్వాసము యేశాస్త్రముపైనను గానరాదని చెప్పుటకు మిక్కిలి విచారము. ఈశాస్త్రము విన్నంతమాత్రమున పెక్కులు ప్రత్యక్షమునకే రూఢి చాలువారగుదురు. కనుకనే జ్యోతిశ్శాస్త్రముపై నమ్మకము పోయినది.

ఈ కాలములో జ్యోతిష్కులు అనేక రకములగా యున్నారు. మిడిమిడిజ్ఞానముకలవారలుగూడ పండితులమనుచు శాస్త్రముయొక్క గౌరవ్యమును మోసముచేయుచున్నారు. అందుచేతనే జ్యోతిశ్శాస్త్రమునందుగల నమ్మకము ప్రజలకు లోపించుచుండుట కలుగుచున్నదని మరివేరుచెప్ప నవసరములేదు. జ్యోతిష్కులు ఎన్నిశాస్త్రములు చదివినను అనుభవజ్ఞానములేనిచో ఫలితములు తృప్తినీయవు గదా.

సుమారు ౪౦౦ సంవత్సరంబులకు, డిగ్రీలుపొందిన ఆంగ్లజ్యోతిష్కులు చెప్పినవిషయములు కల్లలగుచున్నవనియు, శాస్త్రవిరుద్ధములనియు కొందరువాదించి ప్రజలలో అవిశ్వాసమును కల్గజేసియున్నారు.

సుమారు ౧౫ సం॥క్రితం ఒక పెద్దతోకచుక్క కనపించెను, దానివలన ప్రపంచకమునకు ప్రమాదము సంభవించుననియును గొప్ప యుద్ధము కల్గుననియును జ్యోతిష్కులు చెప్పియున్నారు. ఆప్రకారమే "గ్రేట్ వార్" సంభవించినది, ఇన్ని గంటల ఇన్ని నిమిషములకు చంద్రగ్రహణమనిగాని, సూర్యగ్రహణమనిగాని అనుభవజ్యోతిషశాస్త్రజ్ఞులు ముందుగనే వ్రాసి లోకమునకు వెల్లడిపరచుచునేయున్నారు.

కనుక యిన్నియును ప్రత్యక్షమున గాంచుచున్నప్పుడు జ్యోతిశ్శాస్త్రముయొక్క గౌరవ్యమును పోగొట్టుచున్నను శాస్త్రమునకు లోటుగాలేదు. జ్యోతిశ్శాస్త్రమున నేమియో తెలిసికొని అపుడుదానినిగాదనగల సమర్థతను సాధించి యీశాస్త్రము బూటకమని నిర్ధారణ చేయుచో మిక్కిలి బాగుండెడిని, శాస్త్రములు చదువక అనుభవజ్ఞులుచెప్పినమాటలు అనుభవములో చూడక యీశాస్త్రమును తూలనాడుట పాడియా?

కాళిదాసమహాకవి రచించిన "ఉత్తరకాలామృతము" శోధించియుంచెను? వాల్మీకిమహర్షి శ్రీరామజననమునుగురించి జ్యోతిశ్శాస్త్రరీత్యానే ప్రశంసించబడియుండెను! పూర్వపురాజులు పెక్కుజ్యోతిష్కులనుపోషించినట్లు మనముచరిత్రలద్వార చదివియున్నాముగదా! స్వశాస్త్రములను తిరస్కరించుటకన్న మహాపరాధముడే రెండు లేదు.

ఇంతకన్న అత్యమ ... ప్రాప్తించెనో జ్యోతిశ్శాస్త్రజ్ఞానముచేనైనను లోకమునకు వెల్లడించుటగాక అనిఅనుభవజ్ఞులను వేడుచున్నాను. ఇతరశాస్త్రములవలెనె యీజ్యోతిశ్శాస్త్రమునకుకూడ నితరమైన శాస్త్రభాగములను సముధార్చి పండితులు అంగీకరించుటయేగాక అనుభవమున నూటికినూరుభాగములు యథార్థముగ అనుభవములో కనుపించు జ్యోతిశ్శాస్త్రమాత్రములను ప్రకటించు ప్రధానగ్రంధములను పలువిద్యాగంపనములుగా కాపించితిచో యీశాస్త్రముమాత్రము యితరశాస్త్రములవలెనే లోకోపకారముగా నుండదా? దీనికితోడు రాజపోషణయొకటి లభించునో అవారే తక్షణమే యీశాస్త్రము వెంటనే పూర్వప్రతిష్ఠనొంది ... రాగలదని నాదృఢనమ్మకము.

జ్యోతిషరాజ- ఎ-వి- రావు

కమ్మవిద్యార్థిసహాయసంఘ వార్షికోత్సవము

[విలేఖరి] ఖమ్మం

౧౧-౨-౧౯౪౨ తేదిన కమ్మవిద్యార్థి సహాయసంఘవార్షికోత్సవము ఖమ్మంమెట్టులో మహా వైభవముగా జరుపబడినది. నాటి సాయంత్రము ౪గంటలకు సభాప్రారంభకులగు శ్రీరాజా బహద్దరు వెంకట్రామారెడ్డిగారిని బాజాబజంత్రీల మంగళతూర్యములతోను లోకల్ ఫండుట్రావెలర్సు బంగళానుండి పెద్దవూరేగింపుతో తీసుకవచ్చి కమ్మవిద్యార్థివసతిగృహావరణములో యిందుకుగాను నిర్మింపబడిన ప్రత్యేకపందిరిలో ప్రవేశపెట్టిరి, ప్రార్థనతో సభాప్రారంభము జరిగినవెంటనే సంఘాధ్యక్షులు మహారాజ శ్రీ కొమ్మినేనిరోశయ్యగారు తమఉపన్యాసములో నాటి సభాధ్యక్షులగు శ్రీచల్లపల్లిరాజాగారు రానందుకు విచారము తెలుపుచూ సభాప్రారంభకులగు శ్రీరాజాబహద్దరు వెంకట్రామారెడ్డిగారిని సభికులకు పరిచయపరచిరి.

శ్రీచల్లపల్లి రాజాగారు రాకపోవుటచే నాటిసభకు అధ్యక్షులుగా శ్రీ రా॥ బా॥ బహద్దర్ వెంకట్రామారెడ్డి ఓ.బి.యి. గారిని ఎన్నుకొని పుష్పమాలాలంకృతులనుజేసి స్వాగత పత్రము సమర్పించిరి.

తరువాత అధ్యక్షులు ఒకగంటకాలమువరకు ఉర్దులో గంభీరోపన్యాసము గావించిరి. దానిని మాడపాటిహనుమంతరావు (హైకోర్టువకీలు) గారు తెలుగులో భాషాంతరీకరణముచేసిరి.

అధ్యక్షోపన్యాసములోని కొన్నిముఖ్యవిషయములు

వ్యవసాయమే వృత్తిగాగల కమ్మ, రెడ్డి, వెలమలు ఆదిలో ఒకేకులమునకు చెందినవారు. కొంతకాలము తమతమవ్యవహార ప్రాబల్యమును బట్టియు దేశకాలపరిస్థితులనుబట్టియు వేరుపడిరి. ఇప్పుడీకులములవారు ఒకటగుట మంచిది. ఈకులములకు అంతర్వర్ణవివాహములు అవసరము, ధైర్యవంతులును, విద్యావంతులునగు యువతీయువకులు అట్టి అంతర్వివాహములుచేసికొందురుగాక!

బాల్యవివాహములు సంఘవృక్షమునకు చీడపురుగులు. యిందువలన ఏలుకపిల్లలవంటి సంతతి కలుగుచున్నది. విద్యావంతులగు ౧౮-౨౦ ఏండ్ల ప్రాయముగల యువతీయువకులకు వివాహము జరుగవలెను. చదువుకున్న స్త్రీలే, తల్లిదండ్రులైనను సంతానముపుట్టును, తనవిధులను సరిగ నెరవేర్పగలరు. కమ్మసోదరసోదరీమణులు అట్లు ఆచరించెదరనినమ్ముచున్నాను.

మనప్రభువగు నిజాంగారు విద్యకొరకు చాలధనమునువెచ్చించుచున్నారు, వారిఛత్రచ్ఛాయను మనమందరము విద్యనభ్యసించి ప్రభుభక్తి, దేశభక్తికలవారుగా తయారుకావలెను.

విద్యార్థివసతిగృహము చాలఉపయోగకరము. హాస్టలులోని విద్యార్థులందరు ఐకమత్య క్రమశిక్షణములనుఅలవర్చుకొనవలయును. హాస్టలుకుమంచిగ్రంథాలయముండవలెను. హైదరాబాదులోనిరెడ్డిహాస్టలుకు సుమారు ౧౦౦౦౦ విలువగలపుస్తకములు, ఇంగ్లీషు తెలుగు గ్రంథములున్నవి. ఈ హాస్టలుకూడమంచిగ్రంథాలయమును కలిగివుండవలెను- (వీరుయిట్లు ప్రోత్సాహించుటవలన అప్పటికప్పుడు సుమారు ౫౦౦రూపాయలు గ్రంథాలయమునకు వాగ్దానములు జరిగినందుకు శ్రీరాజాబహద్దర్ గారు చాలా సంతసించిరి) ఈహాస్టలులో రెడ్డి, కమ్మ, వెలమవిద్యార్థులుకలసిమెలసి యుండుటకు అవకాశము కలిగించినచో ఈ హాస్టలు హైదరాబాదులోని రెడ్డిహాస్టలుకు శాఖగానుండగలదని నావాంఛితము-అనిముగించిరి.

కార్యదర్శి నివేదిక

అధ్యక్షులు తన ఉపన్యాసము ముగించుకొని ఆటపాటలలో గెలుపొందినవిద్యార్థులకు బహుమతులిచ్చిరి- తరువాత కార్యదర్శిగారు తమ సంఘనివేదికను చదివిరి- అందులోనిముఖ్యవిషయములు:—

౧౮ సంవత్సరములుగా సంఘము పలుకష్టనిష్ఠురములకులోనై సుమారు ౬౫ వేలరూపాయల విరాళములు వసూలుచేసి ఈకమ్మవిద్యార్థి వసతిగృహము నిర్మించితిమి- ఈహాస్టలుకు భోజనశాల మూలధనము కొరవడియున్నది- ఈసంఘమునకు శ్రీవిప్పర్ల వెంకటప్పయ్యగారు దానకర్తలు- ఏడుకేలువాగ్దానముచేసి ౫ వేలకుపైగా యిచ్చియుండిరి- వీరిఔదార్యము ప్రశంసాపాత్రము- ఈసంఘమునకు మిక్కిలిసేవజేసినవారు ౧౫ మాసములక్రితము దివంగతులైన శ్రీ కాళ్ళమూరివీరరాఘవయ్యగారిమరణమునకు మాసంతాపము-

శ్రీ నారాయణరెడ్డిగారు

కార్యదర్శినివేదికతరువాత శ్రీ రావినారాయణరెడ్డిగారు విద్యార్థులు రాజకీయములలో పాల్గొనరాదని హాస్టలుజీవితములో రాజకీయము అనుకొనుండరాదని, ప్రభుత్వమువారు గోటి 3౦లక్షలుఖర్చుచేయుచున్ననూ ప్రజలలో తగినంతవిద్యాభివృద్ధి కనుపించుటలేదని చెప్పిరి- ఇందుకుకారణము ప్రాథమికవిద్యకన్న ఉన్నతవిద్యకు ప్రాముఖ్యతనిచ్చుటయనిరి- అవిద్యావంతులను విద్యావంతులుగా చేయుటే విద్యాధికుల విధియనిరి- విద్యాసంస్థలు అభివృద్ధిచెందుట అవసరమనిరి- కానిట్టి ప్రత్యేకసంస్థలద్వారా విద్యాభివృద్ధికలుగుట కనుపరిచేకమునకు నష్టదాయకముగా నేమోయని తామప్పుడప్పుడు భయపడుచుందుమనిరి- కులసంస్థలు రాజకీయములలో ఏమాత్రము సంబంధముపెట్టుకొనినను మన రాజకీయములు కుక్కలు చించినవిస్తరియగుననిరి- ఇట్టిసంస్థలుకేవలము విద్యాసంస్థలుగనే వృద్ధిపొందవలెనని తమఉపన్యాసమునుముగించిరి-

శ్రీ గద్దెరంగయ్యనాయుడుగారు

వీరితరువాత మద్రాసుశాసనసభాసభ్యులును మద్రాసుకార్పొరేషను సభ్యులునగు శ్రీగద్దెరంగయ్యనాయుడుగారు ఉపన్యసించిరి- హాస్టలు నిర్వాహకులను ప్రశంసించిరి- కమ్మోత్తములను ఆహ్వానించి పెత్తనమిచ్చి ఆశీర్వాదము పొందుట ఈసంస్థకుశుభమనిరి- పూర్వము హిందూదేశములో నూటికి రామంది చదువుకున్నవారుండగా యిప్పుడు రామందిమాత్రమేవుండుటేమని అని బిసెంటమ్మగారు శంకించినదనిరి- ఇందుకుకారణము పూర్వమువిద్యప్రజాసంస్థలద్వారావృద్ధిచెందగా, యిప్పుడుఅది ప్రభుత్వముమీద ఆధారపడియుండుటయనిరి- ఆదిలో కమ్మ, రెడ్డి, వెలమకులములు ఒకటేనని అధికారియుట యిప్పటికయినను సాధ్యమగుననిరి- అకలియుగతమాకెంతయు యిష్టమనిరి- ప్రస్తుతమూగ్రామాదులలోకొట్లాటలు లేక పార్టీలుబడికొట్లాడుకొనుచు గ్రామములు పాడగుచున్నవనిరి- సాంఘికవిషయములలో జాతిమతకుల భేదములువిడనాడి, అందరు ఐకమత్యముతో నుండవలెననిరి- విద్యార్థులకు ఐకమత్యము క్రమశిక్షణఅవసరమనిరి. వారురాజకీయములలో పాల్గొనరాదనిరి.

తరువాత శ్రీవేముగంటి రాజుకిషనరావుగారు ప్రత్యేకసంఘము ఈశ్వర అనూయా ద్వేషములువదలుకొని పనిచేసినంతకాలము తేకము వరిల్లగలదు నష్టముకలిగించదనిరి-

అధ్యక్షులు తమఅంత్యోపన్యాసములో నిజాముగారికి ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధి కలుగుగాకయని అందరిపక్షమున ప్రార్థించి కాలేజికోద్ధరణకు తోడ్పడవలెననియు, వారితో ఇట్టిచేయించుకొనుట చాలఅవశ్యమనిరి-

శ్రీరావిళ్ళ జానకిరామయ్యగారు విద్యార్థుల తరఫున మిక్కిలి సేవచేసిన చేయుచున్న శ్రీవిప్పర్ల వెంకటప్పయ్య రావిళ్ళశంకరయ్య కొమ్మినేనిరోశయ్యగార్లకు కృతజ్ఞతాపూర్వక వందనములర్పించిరి- కీర్తిశేషులగు కాళ్ళమూరివీరరాఘవయ్యగారిసేవనుకొనియాడి వారిఆకాలమరణమునకు సంతాపమువెలిబుచ్చిరి- అధ్యక్షులకు సభనుజయప్రదముగావించిన సభికులకు కృతజ్ఞతను తెలిపిరి.

అప్పటికి రాత్రి ౯గంటలైనది- అయ్యది మంగళవాద్యములు కరతాళధ్వనులతో సభజయప్రదముగా ముగిసినది, సభానంతరము సభకువిచ్చేసిన ఇతర గ్రామస్థులకు భోజనము పెట్టబడెను-

జనగామ చండికాయాగ కార్యకర్తలకు సూచన

జనగామయందు చండికాయాగము ఫాల్గుణ శుద్ధ౧నుండి శుద్ధ౧౧వరకు జరుగునని తెలియుచున్నది. ఈ యాగమునకై పదివేల రూపాయలు అప్పుడే జనగామ సనాతనవైశ్యభక్తసంఘమువారును, మరియు యితరవర్తకప్రముఖులు ప్రోగుచేసిరన్న, వారెంతో ప్రశంసనీయులు. ఈయాగములో నాలుగువేలరూపాయలు భక్తులకు మరియు కేవలము పూజయాగాదివిధులకు బ్రాహ్మణవైశ్యుల మహాజనుల భోజనమునకై యేర్పాట్లు చేయుచున్నట్లును, కక్కిన ఆరువేలరూపాయలు బీదజనమునకు అన్నదానమునకై ప్రత్యేకించినట్లునుకూడ తెలియుచున్నది. బీదజన భోజనవ్యవస్థ వెంకట రామ్రపంతులు (ఆలేరుగిర్దావరు)గారు మున్నగు రాజ్యోద్యోగప్రముఖుల అధీనమున వున్నదని తెలియుచున్నది. వ్యవస్థ చాలబాగుగానున్నదని అప్పుడే ప్రజలు ప్రశంసించుచున్నారు.

కాని కార్యకర్తలు యిట్టి మహాసమయమును పురస్కరించుకొని చండికా యాగము జనగామలో జరిగినట్లు ప్రజలలో చిరస్మరణీయముగ నుండునట్లు చూడవలెనని మనవి-ఇచ్చట ఒక గ్రంథాలయము కొంతకాలముక్రింద స్థాపించబడెను-కాని అదియిప్పుడు గాఢనిద్రలో మునిగియున్నది. కనుక సనాతనవైశ్యభక్తసంఘమువారు ఈ సందర్భములో ఈ గ్రంథాలయము పునరుద్ధరించి కొన్ని గ్రంథరాజములను వార్తాపత్రికలను తెప్పించి యిచ్చిన ప్రజలకు చిరస్థాయిగ హితము చేసినవారగుదురు-డబ్బు వారికిలపెట్టిన శుభకార్యమునకన్న యెన్ని రెట్లో సద్వినియోగపడునని పెద్దలు తలంచుచున్నారు-కనుక కార్యకర్తలు సానుభూతితో యీవిషయమును విచారింతురు గాక- ఈ సందర్భమున దేశసంపన్నులైన మనపూర్వులు చెప్పిన శ్లోకార్థమును స్మరింతురు గాక:-

"నాన్నదాన సమందానం విద్యాదాన మతోధికం అన్నదానాత్క్షణా తృప్తి: యావజ్జీవంతు విద్యయా"

(అన్నదానముతో సమానమైనది లేదుకాని విద్యాదానము మంతకంటెమించినది- అన్నదానముచే క్షణకాలతృప్తి, విద్యాదానముచే యావజ్జీవతృప్తి.) శీర్ణగ్రంథాలయ పునరుద్ధరణ కార్యము విద్యాదానములోనే చేరును కనుక. ఇదేసమయమున జనగామవైశ్యదాతలు ఈ శీర్ణగ్రంథాలయ పునరుద్ధరణకు పూనుకొనుట ఎంతయు యుక్తముగానుండునని నా మనవి.

ఇట్లు
ఒక విద్యాభిమాని

Golkonda Patrika

Volu 16 — No 80 | Published on every Monday and Thursday — Hyderabad Dn. | 19—2—1942

ఆర్యమహాసభ ఉద్గీరు

(స్వ-వి)

ఉద్గీరులో ఆర్యమహాసభ పండిత వినాయక రావుగారిఆధ్యక్షతన ౧౩ ఫిబ్రవరి ౧౯౪౨నుండి విజయవంతముగా జరిగినది. వినాయకరావుగారు ౧౩ తారీకున హైదరాబాదునుండి ఓం పతాకము లతోను, మామిడాకుల తోరణాలతోను అలంకృతమై వైదికధర్మమునకు జయమునాశించు నినాదములతో చేయుచుండిన ౫౦౦మంది జనము తో నిండిన రైలుబండిలో ఉదయము బయలుదేరి పోయిరి. బీదరుజిల్లా స్టేషనులోవారికి ఆర్య... సమాజమువారు సన్మానముచేసిరి. బండి సాయంత్రము ... ఉద్గీరుచేరెను. ... ఘనమైనస్వాగతము జరిగెను.

ఫిబ్రవరి ౧౩వ తారీఖు ఉదయము హవనము తర్వాత ...౫౦౦మందిజనముతో ... మహాసభకైనిర్మించిన శ్యామలాల్ నగర మునకు ... స్టేషనుకరకుపోయెను వినాయకరావుగారు, ఆహ్వానసంఘాధ్యక్షులగు ... గజారూఢులైయుండిరి. ... బ్యాండువాద్యము ఉత్సవము వెంట నుండెను. ఉత్సవమూరేగి గ్రామమధ్యమునుండి శ్యామలాల్ నగరానికి ... చేరెను.

[illegible]

హైదరాబాదు కాంగ్రెసు వారలకు మహాత్ముని సలహా

హైదరాబాదుస్టేట్ కాంగ్రెసుపై నిషేధమును తొలగించవలెనని, అంతవరకు సత్యాగ్రహము చేయుచుండెదమని చెప్పి సత్యాగ్రహము చేసి, అందుచేనంధితులై, ఇటీవల ప్రభుత్వము వారి ఆజ్ఞచే విడుదలచేయబడిన కొందరుకాంగ్రెసువారలు గాంధీమహాత్మునిసలహా పొందుటకై వర్ధాకుపోయియుండిరి. వారలలో స్వామి రామానందతీర్థ, కె ఎస్ వైద్య, దామోదరదాస్ గారలుండిరి. వారలు గాంధిగారికి సత్యాగ్రహుల విడుదలసంగతిని, ఇప్పుడు నిజాంరాష్ట్రములో నున్నపరిస్థితిని తెలియజేసిరి. గాంధిమహాత్ముడు వారలనుమరలఇప్పుడుసత్యాగ్రహముచేయకనిర్మాణకార్యక్రమమునుచేయవలసినదనిసలహానొసగిరి.

ఈసందర్భమున రామానందతీర్థగారు వర్ధా నుండి ఒకప్రకటన హైదరాబాదు వారికై చేసినారు. అందులోఇట్లున్నది:-

"౧౯౪౦మార్చి ...తారీకున శాసన బహిష్కృతమైన హైదరాబాదుస్టేట్ కాంగ్రెసు పని చేయువారలు కొందరు ౧౯౪౦ సెప్టంబరులో ...

[illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B.L.